నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
02.
nipuna
Every Wednesday Free Supplement
1 నవంబర్ 2023
పేజీలు 8

**అంబేద్కర్ విగ్రహం**

భారత్ వెలుపల అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని అమెరికాలోని మేరీలాండ్ రాష్ట్రంలోని అకోకీక్ పట్టణంలో అక్టోబర్ 14న ఆవిష్కరించారు. 19 అడుగుల (5.8 మీటర్లు) ఎత్తులో 'ది స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ' పేరుతో ఈ విగ్రహాన్ని అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్ (ఏఐసీ) ఏర్పాటు చేసింది. గుజరాత్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని తయారు చేసిన శిల్పి రామ్ సుతార్ ఈ విగ్రహాన్ని రూపొందించారు.

# మురికివాడల జనాభా అత్యధికంగా ఉన్న రాష్ట్రం?

## సామాజిక అభివృద్ధి



1. 2011 జనాభా గణాంకాల ప్రకారం అత్యధిక పట్టణ జనాభా శాతం గల మొదటి 3 రాష్ట్రాలు ఏవి?
   1) మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు
   2) తమిళనాడు, మహారాష్ట్ర, కేరళ
   3) కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర
   4) తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర
2. కింది వాటిలో సరికానివి గుర్తించండి?
   ఎ. 2002ను మహిళా సాధికారత సంవత్సరంగా ప్రకటించారు
   బి. ప్రస్తుత జాతీయ మహిళా కమిషన్ చైర్మన్- రేఖా శర్మ
   సి. సుకన్య సమృద్ధి యోజనను 2015లో ప్రవేశపెట్టారు
   1) ఎ, సి 2) ఎ 3) ఎ, బి, సి 4) ఎ, బి
3. కింది వాటిలో సరైన వాక్యాలను గుర్తించండి.
   ఎ. కొఠారి కమిషన్ (1964-66)ను విద్యాభివృద్ధి కోసం నియమించారు
   బి. రాష్ట్ర జాబితాలో ఉన్న విద్యను ఉమ్మడి జాబితాలోకి 1976లో మార్చారు
   సి. విద్యాహక్కు చట్టాన్ని 2009లో తీసుకొచ్చారు
   1) ఎ, సి 2) సి, బి
   3) బి, సి 4) ఎ, బి, సి
4. కింది వాటిని జతపర్చండి.

| పథకం | ప్రవేశపెట్టిన సంవత్సరం |
|---|---|
| ఎ. మిషన్ ఇంద్రధనుష్ | 1. 2005 |
| బి. జనని సురక్ష యోజన | 2. 2001 |
| సి. సర్వశిక్షా అభియాన్ | 3. 2014 |

   1) ఎ-1, బి-2, సి-3
   2) ఎ-2, బి-1, సి-3
   3) ఎ-3, బి-2, సి-1
   4) ఎ-3, బి-1, సి-2
5. భారతదేశాన్ని పోలియో రహిత దేశంగా డబ్ల్యూహెచ్‌వో ఏ సంవత్సరంలో ప్రకటించింది?
   1) 2014, మార్చి 27
   2) 2014, జనవరి 13
   3) 2013, ఏప్రిల్ 1
   4) 2014, ఏప్రిల్ 1
6. 2011 జనాభా లెక్కల ప్రకారం కింది వాటిని జతపర్చండి.

| | |
|---|---|
| ఎ. ఎస్సీ జనాభా సంఖ్యాపరంగా ఎక్కువగా ఉన్న రాష్ట్రం | 1. పంజాబ్ |
| బి. ఎస్సీ జనాభా సంఖ్యాపరంగా తక్కువగా ఉన్న రాష్ట్రం | 2. ఉత్తరప్రదేశ్ |
| సి. ఎస్సీ జనాభా శాతం పరంగా ఎక్కువగా ఉన్న రాష్ట్రం | 3. నాగాలాండ్ |
| డి. ఎస్సీ జనాభా లేని రాష్ట్రం | 4. మిజోరం |

   1) ఎ-1, బి-2, సి-3, డి-4 2) ఎ-3, బి-1, సి-4, డి-2
   3) ఎ-4, బి-3, సి-1, డి-2 4) ఎ-2, బి-4, సి-1, డి-3
7. కింది వాటిని జతపర్చండి.

| మతం | మతగ్రంథం |
|---|---|
| ఎ. సిక్కులు | 1. గురుగ్రంథ్ సాహిబ్ |
| బి. బౌద్ధం | 2. త్రిపిటకలు |
| సి. జైనం | 3. పూర్వాలు |
| డి. జొరాష్ట్రియనిజం | 4. జెండ్ అవెస్టా |

   1) ఎ-1, బి-2, సి-3, డి-4
   2) ఎ-1, బి-2, సి-4, డి-3
   3) ఎ-1, బి-3, సి-2, డి-4
   4) ఎ-1, బి-4, సి-3, డి-2
8. 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో మతాల వారీగా అత్యధిక లింగ నిష్పత్తి ఉన్న మతాల సరైన క్రమాన్ని గుర్తించండి?
   1) క్రైస్తవం, బౌద్ధులు, ముస్లింలు, హిందువులు, సిక్కులు
   2) సిక్కులు, బౌద్ధులు, ముస్లింలు, హిందువులు, క్రైస్తవం
   3) ముస్లింలు, బౌద్ధులు, క్రైస్తవం, హిందువులు, సిక్కులు
   4) క్రైస్తవులు, బౌద్ధులు, జైనులు, ముస్లింలు, హిందువులు
9. కింది మతాల్లో అక్షరాస్యత రేటు తక్కువగా ఉన్న మతం?
   1) హిందూ 2) ముస్లిం
   3) క్రైస్తవం 4) సిక్కులు
10. కింది వాటిలో సరైనది గుర్తించండి.
   ఎ. 2011 జనాభా లెక్కల ప్రకారం దేశ జనాభాలో ఎస్సీ జనాభా 16.6 శాతం
   బి. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ జనాభాలో ఎస్సీ జనాభా 14.54 శాతం
   సి. 2011 జనాభా లెక్కల ప్రకారం దేశ జనాభాలో ఎస్టీ జనాభా 8.6 శాతం
   డి. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ జనాభాలో ఎస్టీ జనాభా 9.1 శాతం
   1) ఎ, బి, సి 2) బి, డి
   3) ఎ, బి, డి 4) ఎ, బి, సి, డి
11. 2001-11 మధ్యకాలంలో ఏ మతంలో జనాభా వృద్ధి రేటు ఎక్కువగా నమోదైంది?
   1) హిందూ 2) ముస్లిం
   3) క్రైస్తవం 4) సిక్కులు
12. కింది వాటిని జతపర్చండి.

| | |
|---|---|
| ఎ. గృహహింస నిరోధక చట్టం | 1. 2005 |
| బి. వరకట్న నిషేధ చట్టం | 2. 1961 |
| సి. సమాన వేతనాల చట్టం | 3. 1976 |
| డి. నిర్భయ చట్టం | 4. 2013 |

   1) ఎ-1, బి-2, సి-3, డి-4
   2) ఎ-1, బి-3, సి-2, డి-4
   3) ఎ-1, బి-3, సి-2, డి-4
   4) ఎ-2, బి-1, సి-3, డి-4
13. కింది వాటిలో సరైనవి గుర్తించండి.
   ఎ. మొదటి లోక్‌సభలో 22 మంది మహిళలు ప్రాతినిధ్యం వహించారు
   బి. ప్రస్తుతం లోక్‌సభలో 78 మంది మహిళలు ప్రాతినిధ్యం వహించారు
   1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు
14. కింది వాటిలో సరైనవి గుర్తించండి.
   ఎ. మైనార్టీలపై అధ్యయనం చేయమని కేంద్ర ప్రభుత్వం రాజేంద్ర సింగ్ సచార్ కమిటీని ఏర్పాటు చేశారు
   బి. తెలంగాణ రాష్ట్రంలో ముస్లిం సామాజిక వర్గంపై అధ్యయనం చేసిన కమిటీ- సుధీర్ కమిటీ
   1) ఎ, బి 2) బి 3) ఎ 4) ఏదీకాదు
15. కులానికి ఆరు లక్షణాలుంటాయని పేర్కొన్న శాస్త్రవేత్త ఎవరు?
   1) ఎస్‌సీ దూబె 2) ఆంద్రె బెటెల్లె
   3) శ్రీనివాస్ 4) ఘర్యే
16. కింది వారిలో భారతీయ తెగల లక్షణాలను తెలియజేసింది ఎవరు?
   1) ఎస్‌సీ దూబె 2) శ్రీనివాస్
   3) బోగ్ 4) డీజీ మాండెల్ బాయ్
17. సబల పథకాన్ని ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టారు?
   1) 2006 2) 2007
   3) 2010 4) 2011
18. జాతీయ సామాజిక సహాయ పథకంలో ప్రధాన అంశం ఏది?
   ఎ. జాతీయ వృద్ధాప్య పింఛన్ పథకం
   బి. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం
   సి. జాతీయ ప్రసూతి ప్రయోజన పథకం
   1) ఎ, సి 2) ఎ 3) బి 4) ఎ, బి, సి
19. కింది వాటిని జతపర్చండి.

| | |
|---|---|
| ఎ. జనని సురక్ష యోజన | 1. 2005 |
| బి. జనని శిశు సురక్ష యోజన | 2. 2011 |
| సి. మిషన్ ఇంద్రధనుష్ | 3. 2014 |

   1) ఎ-1, బి-2, సి-3
   2) ఎ-2, బి-1, సి-3
   3) ఎ-1, బి-3, సి-2
   4) ఎ-2, బి-3, సి-1
20. 2011లో మిలియన్‌కు మించిన జనాభా ఉన్న నగరాల సంఖ్య ఎంత?
   1) 53 2) 54 3) 52 4) 50
21. కింది వాటిలో సరైనవి గుర్తించండి.
   ఎ. 2018-20లో భారతదేశంలో మాతృ మరణాల రేటు- 97
   బి. 2018-20లో తెలంగాణ రాష్ట్రంలో మాతృ మరణాల రేటు- 43
   సి. మాతృ మరణాల రేటులో భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం అతి తక్కువ రేటు ఉన్న 3వ రాష్ట్రం
   1) ఎ 2) బి, సి 3) ఎ, సి 4) ఎ, బి, సి
22. 2022-23లో నైపుణ్యంలేని మాన్యువల్ వర్కర్లకు ఎంజీఎన్ఆర్ఈజీ పథకం కోసం భారత ప్రభుత్వం అత్యల్ప వేతన రేటును కింది ఏ రాష్ట్రంలో నిర్ణయించింది?
   ఎ. బీహార్ బి. ఛత్తీస్‌గఢ్
   సి. మధ్యప్రదేశ్ డి. ఉత్తరప్రదేశ్
   1) బి, సి 2) బి, సి, డి
   3) ఎ, బి, సి, డి 4) ఎ, సి
23. 2011 జనాభా లెక్కల ప్రకారం కింది నగరాలను, వాటి జనాభా ఆధారంగా అవరోహణ క్రమంలో అమర్చండి?
   ఎ. హైదరాబాద్ బి. బెంగళూరు
   సి. చెన్నై డి. ఢిల్లీ
   1) ఎ, బి, సి, డి 2) డి, ఎ, సి, బి
   3) డి, సి, బి, ఎ 4) డి, బి, ఎ, సి
24. కింది వాటిని జతపర్చండి.

| రాష్ట్రం | జనాభా శాతం (2011) |
|---|---|
| ఎ. తమిళనాడు | 1. 48.5 శాతం |
| బి. కేరళ | 2. 47.72 శాతం |
| సి. మహారాష్ట్ర | 3. 45.23 శాతం |

   1) ఎ-1, బి-2, సి-3
   2) ఎ-2, బి-3, సి-1
   3) ఎ-1, బి-3, సి-2
   4) ఎ-3, బి-2, సి-1
25. 2011 జనాభా లెక్కల ప్రకారం అత్యధిక మురికివాడలు గల రాష్ట్రాలను అవరోహణ క్రమంలో అమర్చండి.
   ఎ. తమిళనాడు బి. మధ్యప్రదేశ్
   సి. ఉత్తరప్రదేశ్ డి. కర్ణాటక
   1) ఎ, సి, బి, డి 2) ఎ, బి, సి, డి
   3) ఎ, సి, బి, డి 4) సి, బి, ఎ, డి
26. మురికివాడల జనాభా అత్యధికంగా ఉన్న రాష్ట్రం?
   1) తమిళనాడు 2) ఉత్తరప్రదేశ్
   3) బిహార్ 4) మహారాష్ట్ర
27. 1951లో భారతదేశంలో పట్టణ ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఏ అనుపాతంలో ఉన్నారు?
   1) ప్రతి ముగ్గురు వ్యక్తుల్లో ఒకరు
   2) ప్రతి నలుగురు వ్యక్తుల్లో ఒకరు
   3) ప్రతి ఐదుగురు వ్యక్తుల్లో ఒకరు
   4) ప్రతి ఆరుగురు వ్యక్తుల్లో ఒకరు
28. 2011లో భారతదేశంలో పట్టణ అక్షరాస్యత రేటు ఎంత?
   1) 84.98 శాతం 2) 87.98 శాతం
   3) 83.98 శాతం 4) 88.98 శాతం
29. కింది వాటిలో సరైనవి గుర్తించండి.
   ఎ. 2011లో పట్టణ పురుషుల అక్షరాస్యత రేటు- 89.67 శాతం ఉంది
   బి. 2011లో స్త్రీల అక్షరాస్యత రేటు 79.92 శాతం ఉంది
   1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు
30. కింది వాటిని జతపర్చండి.

| పథకం | ప్రవేశపెట్టిన సంవత్సరం |
|---|---|
| ఎ. జేఆర్‌వై | 1. 1997 |
| బి. యూబీఎస్‌పీ | 2. 1990 |
| సి. పీఎంఆర్‌వై | 3. 1993 |
| డి. ఎస్‌జేఎస్ఆర్‌వై | 4. 1989 |

   1) ఎ-1, బి-2, సి-3, డి-4
   2) ఎ-4, బి-1, సి-2, డి-3
   3) ఎ-4, బి-2, సి-3, డి-1
   4) ఎ-4, బి-3, సి-2, డి-1
31. భారతదేశంలో ఒక ప్రాంతాన్ని పట్టణంగా పిలవాలంటే ఉండాల్సిన లక్షణాలు ఏమిటి?
   ఎ. కనీసం 5000 జనాభా ఉండాలి
   బి. కనీసం 75 శాతం మంది పురుషులు వ్యవసాయేతర రంగాల్లో పని చేస్తూ ఉండాలి
   సి. చదరపు కిలోమీటర్‌కు 400 మంది నివసిస్తూ ఉండాలి
   1) ఎ, బి 2) బి 3) ఎ, సి 4) ఎ, బి, సి
32. డెమోగ్రాఫిక్ డివిడెండ్ అంటే?
   1) 15 సంవత్సరాల్లోపు పిల్లల శాతం పెరుగుతూ రావడం
   2) 15-64 సంవత్సరాల్లోపు మనుషుల శాతం పెరుగుతూ రావడం
   3) 60 సంవత్సరాలపై వృద్ధులు పెరుగుతూ రావడం
   4) 85 సంవత్సరాలపై ఉన్న అధిక వృద్ధులు పెరుగుతూ రావడం
33. కింది వాటిని జతపర్చండి.

| | |
|---|---|
| ఎ. 1891-1921 | 1. క్రమ వృద్ధి |
| బి. 1921-51 | 2. సత్వర అధిక వృద్ధి |
| సి. 1951-81 | 3. తగ్గుతుందనే సంకేతాలతో కూడిన అధిక వృద్ధి |
| డి. 1981-2011 | 4. స్తబ్దతతో కూడిన జనాభా |

   1) ఎ-1, బి-1, సి-3, డి-2
   2) ఎ-1, బి-2, సి-3, డి-4
   3) ఎ-4, బి-1, సి-2, డి-3
   4) ఎ-4, బి-2, సి-1, డి-3
34. కింది వాటిని జతపర్చండి.

| | |
|---|---|
| ఎ. క్రైస్తవులు | 1. అత్యధిక అక్షరాస్యత |
| బి. జైనులు | 2. అత్యధిక జనాభా శాతం |
| సి. ముస్లింలు | 3. అత్యధిక సెక్స్ రేషియో |
| డి. హిందువులు | 4. అత్యధిక జనాభా వృద్ధి |

   1) ఎ-2, బి-3, సి-1, డి-4
   2) ఎ-3, బి-2, సి-4, డి-1
   3) ఎ-3, బి-1, సి-2, డి-4
   4) ఎ-3, బి-1, సి-4, డి-2
35. కింది వాటిలో తప్పు జతను గుర్తించండి.
   1) అధిక హిందూ జనాభా శాతం గల రాష్ట్రం – ఉత్తరప్రదేశ్
   2) అధిక జైన జనాభా శాతం గల రాష్ట్రం- మహారాష్ట్ర
   3) ఎస్సీ జనాభా శాతం అధికంగా గల రాష్ట్రం- పంజాబ్
   4) ఎస్టీ జనాభా శాతం అధికంగా గల రాష్ట్రం – మిజోరం
36. కింది వాటిని జతపర్చండి.

| | |
|---|---|
| ఎ. మహే | 1. అత్యధిక జనాభా వృద్ధి |
| బి. సర్చిప్ | 2. అత్యధిక జన సాంద్రత |
| సి. నార్త్ ఈస్ట్ ఢిల్లీ | 3. అత్యధిక అక్షరాస్యత |
| డి. కురుంగ్‌కుమె | 4. అత్యధిక స్త్రీ పురుష నిష్పత్తి |

   1) ఎ-4, బి-1, సి-2, డి-3
   2) ఎ-3, బి-2, సి-1, డి-4
   3) ఎ-4, బి-3, సి-2, డి-1
   4) ఎ-4, బి-2, సి-1, డి-3
37. వృత్తులవారీ విభజన అంటే?
   1) వివిధ వృత్తుల స్వభావం
   2) వివిధ వృత్తుల్లో పని చేసే జనాభా పంపిణీ
   3) దేశంలో పని చేసే జనాభా పరిమాణం
   4) దేశంలో నివసించే జనాభా సంఖ్య
38. ఏ రోజున ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహిస్తారు?
   1) జనవరి 11 2) జూలై 11
   3) డిసెంబర్ 11 4) సెప్టెంబర్ 11

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 1-4, | 2-2, | 3-4, | 4-4, |
| 5-1, | 6-4, | 7-1, | 8-4, |
| 9-2, | 10-4, | 11-2, | 12-1, |
| 13-1, | 14-1, | 15-4, | 16-4, |
| 17-4, | 18-4, | 19-1, | 20-1, |
| 21-4, | 22-1, | 23-3, | 24-1, |
| 25-2, | 26-4, | 27-4, | 28-1, |
| 29-3, | 30-3, | 31-4, | 32-2, |
| 33-3, | 34-4, | 35-1, | 36-3, |
| 37-2, | 38-2 | | |

పన్నాల శ్రవణ్ కుమార్
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్

